# భారతదేశ చరిత్ర

**1.** రెండో మైసూరు యుద్ధం ఏ సంధితో ముగిసింది?

1) ఎక్స్–లా–చాపెల్ సంధి
2) శ్రీరంగపట్నం సంధి
3) మంగళూరు సంధి
4) అమృత్‌సర్ సంధి

**2.** మద్రాస్‌లోని సెయింట్ జార్జి కోట ఎవరిది?

1) ఫ్రెంచివారిది
2) ఇంగ్లిష్‌వారిది
3) డచ్చివారిది
4) పోర్చుగీసువారిది

**3.** టిప్పు సుల్తాన్ స్వేచ్ఛా వృక్షాన్ని ఎక్కడ నాటించాడు?

1) కడలూరు
2) మంగళూరు
3) శ్రీరంగపట్నం
4) దిండిగల్

**4.** బెంగాల్ గవర్నర్ జనరల్ హోదాను 'గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా'గా ఏ చట్టం ద్వారా మార్చారు?

1) 1833 చార్టర్ చట్టం
2) 1835 చట్టం
3) 1813 చార్టర్ చట్టం
4) 1878 చట్టం

**5.** హైదరాబాద్ నిజాం, నిజాం–ఉల్–ముల్క్ ఏ సంవత్సరంలో మరణించాడు?

1) 1746
2) 1744
3) 1748
4) 1758

**6.** మూడో పానిపట్టు యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?

1) 1521
2) 1556
3) 1764
4) 1761

**7.** సాంస్కృతిక పునరుజ్జీవ పితామహుడు అని ఎవరినంటారు?

1) దేవేంద్రనాథ్ ఠాగూర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్
4) దయానంద సరస్వతి

**8.** బ్రహ్మ సమాజ స్థాపకుడు ఎవరు?

1) కేశవ చంద్రసేన్
2) రాజా రామమోహన్‌రాయ్
3) హరిహరానంద్
4) దేవేంద్రనాథ్ ఠాగూర్

**9.** తత్వబోధిని సభను నెలకొల్పింది ఎవరు?

1) దేవేంద్రనాథ్ ఠాగూర్
2) సుబ్రహ్మణ్యశాస్త్రి
3) కేశవ చంద్రసేన్
4) రాజా రామమోహన్‌రాయ్

**10.** భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుకున్నదెవరు?

1) హెన్రీ
2) కొలంబస్
3) వాస్కోడిగామా
4) మాజిలాన్

**11.** కాన్‌స్టాంట్‌నోపుల్‌ను తురుష్కులు ఏ సంవత్సరంలో ఆక్రమించారు?

1) 1453
2) 1653
3) 1353
4) 1553

**12.** గులాంగిరి గ్రంథ రచయిత ఎవరు?

1) తులసీరామ్
2) బెహరాంజి
3) రాధాకాంత్‌దేవ్
4) జ్యోతిబా పూలే

**13.** సైన్య సహకార ఒప్పందాన్ని అంగీకరించిన తొలి స్వదేశీ రాజు ఎవరు?

1) వాజిద్ అలీషా
2) బహదూర్ ఖాన్
3) నిజాం అలీ
4) కున్వర్ సింగ్

**14.** ప్లాసీ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?

1) 1764 2) 1857 3) 1756 4) 1757

**15.** శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశపెట్టిన గవర్నర్ జనరల్ ఎవరు?

1) వారన్ హేస్టింగ్స్ 2) వెల్లస్లీ 3) కారన్ వాలీస్ 4) డల్హౌసీ

**16.** బక్సార్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?

1) 1757 2) 1761 3) 1756 4) 1764

**17.** 1857 సిపాయిల తిరుగుబాటుకు తక్షణ కారణం?

1) సైన్యసహకార ఒప్పందాలు 2) ఎన్‌ఫీల్డ్ తుపాకీ మందు

3) శాశ్వత శిస్తు విధానం 4) దివానీ హక్కు

**18.** భారతదేశ మొదటి వైస్రాయ్‌గా నియమితులైంది?

1) డల్హౌసీ 2) బెంటింక్ 3) కానింగ్ 4) రిప్పన్

**19.** మూడో పానిపట్టు యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?

1) 1761 2) 1764 3) 1757 4) 1759

**20.** డివైన్ కామెడీ గ్రంథ రచయిత ఎవరు?

1) పెట్రార్క్ 2) డాంటే 3) విరాస్మస్ 4) బేకన్

**21.** అచ్చు యంత్రాన్ని కనుక్కున్నది?

1) థామస్ మోర్ 2) జాన్ విక్లిఫ్ 3) జాన్ గూటెన్‌బర్గ్ 4) ఫ్రాన్సిస్ డ్రేక్

**22.** చివరి మొగల్ చక్రవర్తి ఎవరు?

1) షా ఆలం 2) రెండో బహదూర్‌షా

3) ఖాన్ బహదూర్ ఖాన్ 4) మీర్ ఖాసిం

**23.** రాజా రామమోహన్‌రాయ్ ఎక్కడ మరణించారు?

1) లాంక్‌షైర్ 2) లండన్ 3) బ్రిస్టల్ 4) పారిస్

**24.** బ్రహ్మధర్మం గ్రంథ రచయిత ఎవరు?

1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) అక్షయ కుమార్

3) రామచంద్ర 4) రాధాకాంత్‌దేవ్

**25.** సంవాద కౌముది, మిరాత్-ఉల్-అక్బర్ పత్రికలను ప్రారంభించింది?

1) కేశవ చంద్రసేన్ 2) రాధాకాంత్‌దేవ్

3) తారాచంద్ 4) రాజా రామమోహన్‌రాయ్

**26.** వివేకవర్ధిని పత్రికను ప్రారంభించింది?

1) కందుకూరి వీరేశలింగం 2) దయానంద సరస్వతి

3) చిలకమర్తి లక్ష్మీనరసింహం 4) కేశవ చంద్రసేన్

**27.** కందుకూరి వీరేశలింగం భార్య పేరు ఏమిటి?

1) అన్నపూర్ణాదేవి 2) రాజ్యలక్ష్మి 3) సుబ్బమ్మ 4) లక్ష్మీబాయమ్మ

www.eenadupratibha.net

**28.** ప్రార్థనా సమాజ స్థాపకుడు ఎవరు?

1) ఆనందమోహన్ బోస్
2) లాలా హంసరాజ్
3) ఆత్మారాం పాండురంగ
4) దయానంద సరస్వతి

**29.** 1875, ఏప్రిల్ 10న ఆర్యసమాజాన్ని స్థాపించింది ఎవరు?

1) విరజానందుడు
2) దయానంద సరస్వతి
3) కేశవ చంద్రసేన్
4) దేవేంద్రనాథ్ ఠాగూర్

**30.** దయానంద సరస్వతి ఎవరి వద్ద శిష్యరికం చేశారు?

1) తోతాపురి
2) అక్షయ కుమార్
3) రాధాకాంత్‌దేవ్
4) విరజానంద

**31.** వేదభాష్య భూమిక, సత్యార్థ ప్రకాశ్, వేద భాష్య గ్రంథ రచయిత ఎవరు?

1) అనిబిసెంట్
2) దయానంద సరస్వతి
3) కేశవ చంద్రసేన్
4) ఆత్మారాం పాండురంగ

**32.** ఆర్య సమాజ సిద్ధాంత ప్రచారానికి దయానంద సరస్వతి ఉపయోగించిన భాష ఏది?

1) ఇంగ్లిష్
2) హిందీ
3) పంజాబీ
4) గుజరాతీ

**33.** రామకృష్ణ పరమహంస అసలు పేరు?

1) గదాధరుడు
2) నరేంద్రనాథ్
3) వివేకానంద
4) విరజానంద

**34.** శుద్ధి ఉద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?

1) రాజా రామమోహన్‌రాయ్
2) దయానంద సరస్వతి
3) వివేకానంద
4) కేశవ చంద్రసేన్

**35.** వేదయుగాలకు తరలిపొండి అనే నినాదం ఎవరిది?

1) వివేకానంద
2) రామకృష్ణ పరమహంస
3) ఆత్మరాం పాండురంగ
4) దయానంద సరస్వతి

**36.** దక్షిణేశ్వర యోగిగా ప్రసిద్ధి చెందింది?

1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రామకృష్ణ పరమహంస
3) చిలకమర్తి లక్ష్మీనరసింహం
4) వివేకానంద

**37.** నదులన్నీ సముద్రంలోకి సంగమించినట్టు మతాలన్నీ భగవంతుడిలో లీనమవుతాయని ప్రవచించింది ఎవరు?

1) వివేకానంద
2) రామకృష్ణ పరమహంస
3) దయానంద సరస్వతి
4) వీరెవరూ కాదు

**38.** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో పని చేసింది ఎవరు?

1) రామకృష్ణ మఠం
2) దివ్యజ్ఞాన సమాజం
3) ఆర్య సమాజం
4) బ్రహ్మ సమాజం

**39.** వివేకానంద అసలు పేరు?

1) మూల్‌శంకర్
2) నరేంద్రనాథ్ దత్తా
3) గదాధరుడు
4) వీరేంద్రనాథ్ దత్తా

**40.** ప్రబుద్ధ భారతి, ఉద్బోధన పత్రికలు స్థాపించింది ఎవరు?

1) వివేకానంద 2) డి.కె. కార్వే 3) మహాదేవ గోవింద రనడే 4) గోపాలకృష్ణ గోఖలే

**41.** 1897లో రామకృష్ణ మిషన్‌ను వివేకానంద ఎక్కడ స్థాపించారు?

1) ఏలూరు 2) బేలూరు 3) మదనపల్లి 4) మైసూరు

**42.** భారతదేశ గ్రామాల్లోని పేదరికాన్ని హిందీ రచనల్లో తెలియజేసింది?

1) కె.వి. పుట్టప్ప 2) మహ్మద్ ఇక్బాల్ 3) హరినారాయణ 4) ప్రేమ్‌చంద్

**43.** మన దేశంలో మొట్టమొదటి వైద్య విద్యార్థి ఎవరు?

1) సి.వి. రామన్ 2) జగదీష్ చంద్రబోస్ 3) మహేంద్రలాల్ సర్కార్ 4) హరగోవింద్ ఖొరానా

**44.** కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలాన్ని ఆంగ్లంలోకి తర్జుమా చేసింది ఎవరు?

1) కర్జన్ 2) విలియం జోన్స్ 3) మాక్స్ ముల్లర్ 4) మార్షల్

**45.** మన దేశంలో మొదటి నూలు మిల్లును 1853లో ఎక్కడ ప్రారంభించారు?

1) కలకత్తా 2) బొంబాయి 3) మద్రాస్ 4) బెంగళూరు

**46.** ఆలీఘర్ ఉద్యమ ప్రారంభకుడు ఎవరు?

1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) ఆగాఖాన్ 3) అబ్దుల్ లతీఫ్ 4) నాసిరుద్దౌలా

**47.** 1873లో సత్యశోధన్ సమాజాన్ని స్థాపించింది ఎవరు?

1) రఘునాథరావు 2) జ్యోతిబా పూలే 3) రాధాకాంత్‌దేవ్ 4) దీన్‌దయాళ్

**48.** జ్యోతిబా పూలే భార్య పేరు ఏమిటి?

1) సావిత్రిబాయి 2) కమలాబాయి 3) రుక్మిణీబాయి 4) పూర్ణాబాయి

**49.** 'తండ్రిని సమీపించే బిడ్డకు మధ్యవర్తి అవసరం లేనట్లే భగవంతుని చేరడానికి పురోహితుడు అవసరం లేదు' అని పేర్కొన్నది ఎవరు?

1) జ్యోతిబా పూలే 2) వివేకానంద 3) బి.ఆర్. అంబేడ్కర్ 4) దయానంద సరస్వతి

**50.** గాంధీ – ఇర్విన్ ఒప్పందంలో భాగంగా శాసనోల్లంఘన ఉద్యమాన్ని నిలిపివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తి?

1) సుభాష్‌చంద్ర బోస్ 2) సి. రాజగోపాలాచారి 3) మోతీలాల్ నెహ్రూ 4) సర్దార్ వల్లభాయ్ పటేల్

**జవాబులు**

1-3; 2-2; 3-3; 4-1; 5-3; 6-4; 7-2; 8-2; 9-1; 10-3; 11-1; 12-4; 13-3; 14-4; 15-3; 16-4; 17-2; 18-3; 19-1; 20-2; 21-3; 22-2; 23-3; 24-1; 25-4; 26-1; 27-2; 28-3; 29-2; 30-4; 31-2; 32-2; 33-1; 34-2; 35-4; 36-2; 37-2; 38-1; 39-2; 40-1; 41-2; 42-4; 43-3; 44-2; 45-2; 46-1; 47-2; 48-1; 49-1; 50-1.

**రచయిత: అమరనేని కృష్ణ**